

రివర్‌బేలో 'క్షత్రియ ఫుడ్స్' ప్రారంభం


ప్రారంభిస్తున్న కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస్‌వర్మ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం రివర్ బేలో నూతనంగా ఏర్పాటు చేసిన క్షత్రియ ఫుడ్స్ హోటల్‌ను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఉండి ఎంఎల్‌ఎ రఘురామకృష్ణమరాజు, ముమ్మిడివరం ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ ఎంఎల్‌సి సోము వీర్రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తేరుకోని లంక గ్రామాలు

- వరుస వరదలతో సాగుకు అంతరాయం
- ఇళ్ల చుట్టూ తొలగని మురుగు నీరు
- ముంపులోనే పంటలు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి - మామిడికుదురు

గోదావరి వరద ప్రవాహం క్రమేపీ తగ్గింది. ఇప్పటి వరకు లంక గ్రామాలు వరద ముంపులోనే ఉన్నాయి. లంక గ్రామాల్లో వరద ప్రభావం ఇంకా పూర్తిగా తేరుకోలేదు. గోదావరి వరదలు లంక రైతులను గత మూడు మాసాల నుంచి వరదలకులు ముంచెత్తడంతో రైతులు ఆందోళనచెందుతున్నారు. వైనతేయ, వశిష్ట, గౌతమినది తీరం వెంబడి లంక గ్రామాలలో రైతులు ఎక్కువగా కూరగాయల పంటలు సాగు చేస్తుంటారు. దీంతో పాటు వాణిజ్య పంటలైన అరటి, కంద, పసుపు తదితర పంటలు సాగు చేస్తుంటారు.

వరుస వరదలతో రైతులకు తీవ్ర నష్టం

జూలైలో వచ్చిన వరదలతో వాణిజ్య పంటలు, ఉద్యాన పంటలు పూర్తిగా వరద నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు. ఆగస్టు, సెప్టెంబర్ నెల్లో కూడా వరసగా వరదలు రావటంతో సాగుకు వీలుపడని పరిస్థితి నెలకొన్నాయి. వరదలు భారీ వర్షాలు రావడంతో మరో 20 రోజులు సహకరిస్తే అక్టోబర్ నెలాఖరు నాటికి కొత్తగా సాగుకు సమాయత్తం కావచ్చు అని రైతులు పేర్కొన్నారు. ఏ రకమైన కూరగాయలైనా వరదల ముందు కిలో రూ.40 నుంచి రూ.60 మధ్య ధర పలుకుతున్నాయి. వరదల ప్రభావం తగ్గిన తరువాత కూరగాయలకు డిమాండ్ పెరిగింది. వరద ప్రభావం సాకుగా వ్యాపారులు ఏ రకమైన కూరగాయలైనా కిలో రూ.100 నుంచి రూ.120 ల మధ్య అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అధిక ధరలతో కూరగాయలు కొనుగోలు చేయలేక ప్రజలు అవస్థలుపడుతున్నారు


మామిడికుదురు మండలంలో అప్పనపల్లి గ్రామంలో వరద నీటిలో నానుతున్న అరటి తోటలు

పశుగ్రాసానికి తీవ్ర కొరత

మూడు మాసాలలో మూడు సార్లు వచ్చిన వరద ల తో పచ్చి మేతకు తీవ్ర కొరత ఏర్పడింది ప్రభుత్వం ఉచితంగా దాణ అందించింది. లంక భూముల సాగు చేసే రైతు లకు పంటతో పాటు పాడి పశువులు కూడా ఉంటాయి పెదపట్నం లంక, అప్పనపల్లి, పెదపట్నం, ఎ.పసువల్లి, నాగుల్లంక, మొండెపులంక, ఉడుముడిలంక, పెదపూడిలంక, కనకాయలంక తదితర లంక గ్రామాల్లో రైతులు ఎక్కువగా కూరగాయలు సాగు తో పాటు పశువుల పెంపకం పాల ఉత్పత్తి మీద ఆధారపడి జీవిస్తుంటారు. వరస వరదలతో గత మూడు మాసాల నుంచి పచ్చి మేతలేక రైతులు అవస్థలు పడుతున్నారు. పచ్చి మేత కొరతతో పాల దిగుబడులు తగ్గిపోవడంతో రైతులు ఆదాయానికి గండి పడింది. అక్టోబర్ నెలాఖరు వరకుసాగు చేసేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేవు. పంట కోల్పోయిన రైతులకు ఆలస్యం చేయకుండా పంటనష్ట పరిహారం త్వరగా అందిస్తే మళ్లీ సాగుకు సమాయత్తమవుతామని లంక రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

తగ్గిన పాడి ఉత్పత్తులు



గత మూడు మాసాల నుంచి వరదలతో పచ్చి మేత కరువైంది మరో నెల రోజుల వరకు కానీ పచ్చి మేత లభ్యం కాని పరిస్థితి. మూడు మాసాల్లో వరుస వరదల కారణంగా పచ్చగడ్డికి తీవ్ర కొరత ఏర్పడింది. దీని ప్రభావంతో పాడి ఉత్పత్తి ప తగ్గిపోయి ఫలితంగా ఆదాయం పడిపోయింది.

-బండారు సత్తిబాబు, పాడి రైతు, పెదపట్నంలంక


అప్పనపల్లి లో ఇళ్ల చుట్టూ ఇంకా నిలిచి న వరద నీరు

అరటి తోటలకు తీరని నష్టం



అరటి తోటలు మూడు మాసాల నుంచి వరద నీటిలో నానుతుండటంతో తీరని నష్టం ఏర్పడింది. పంట చేతికందే సమయంలో వరద ముంచెత్తడంతో అరటి దిగుబడులు తగ్గిపోయాయి. మళ్లీ సాగు చేయాలంటే భయమేస్తుంది పెట్టుబడి పెట్టడం తప్ప వరస నష్టాలే వెంటాడుతున్నాయి .

-కామిశెట్టి సత్యనారాయణ, కౌలు రైతు, అప్పనపల్లి


ఏచూరికి నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్, సిపిఎం,ప్రజాసంఘాల నాయకులు

ఏచూరి మృతి దేశానికి తీరని లోటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజాస్వామ్యవాది, ఉత్తమ పార్లమెంటేరియన్ సీతారామ్ ఏచూరికి ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఆదివారం రాత్రి బైపాస్ రోడ్‌లోని సిమెంట్రిపేట బాబు జగ్జీవన్‌రావ్ కమిటీ హాల్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి పవన్, సిఐటియు జిల్లా కార్యదర్శి పూర్ణిమరాజు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రాజా, డివైఎఫ్‌ఐ జిల్లా నాయకులు వి.రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు అప్పారావు మాట్లాడుతూ సీతారామ్ ఏచూరి గొప్ప ప్రజాస్వామ్య వాది అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన తెలుగు వారు కావడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమన్నారు. భారత ప్రజల అభ్యున్నతికి పోరాడిన యోధుడైన ఏచూరికి భారతరత్న అవార్డు ప్రకటించాలని, భారత పార్లమెంట్‌లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం నగర కార్యదర్శి పవన్ మాట్లాడుతూ ఏచూరి మృతి భారత కార్మిక, కర్షక, కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర లోటు అని అన్నారు. కార్మిక హక్కుల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ టౌన్ ఇన్‌ఛార్జి తోలేటి రాంప్రసాద్, రాష్ట్ర నాయకులు డాన్ సూరి, ఆర్.సుధాకర్, వైరల రమేష్, కూరాకుల రాజు, పెద్దాపూడి ఎల్లారావు, అర్జున్ మాదిగ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు .

చాగల్లు : సీతారాం ఏచూరి మరణం దేశానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.సుందరబాబు అన్నారు. ఆదివారం చాగల్లులో సీతారాం ఏచూరి సంతాప సభ గారపాటి వెంకట సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత ఏచూరి చిత్రపటానికి శాఖా కార్యదర్శి కెకె.దుర్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందరబాబు మాట్లాడుతూ ప్రతిక్షణం కార్మిక, కర్షక సమస్యలపై ఏచూరి పోరాడారన్నారు. రెండు సార్లు రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారన్నారు. ఆయన సలహాలు, సూచనలను అధికార, ప్రతిపక్ష సభ్యులు కూడా హుందాగా స్వీకరించే వారిని గుర్తు చేశారు. యుపిఎ పాలనలో ప్రజలకు, కార్మికులకు, విద్యార్థులకు ఉపయోగపడే చట్టాలు రావడానికి కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అన్నారు. ఈ సంతాప సభలో జుట్ట కృష్ణమూర్తి, ఎస్‌కె. ఆదామ్, కె.తాతారావు, కొండయ్య, పల్లయ్య, కంకటాల బుద్ధుడు తదితరులు పాల్గొన్నారు.


చాగల్లులో....

దుర్వినియోగమైన నగదు రికవరీ

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం మండలం జి.యర్రంపాలెం బ్యాంకు ఆఫ్ బరోడా బ్రాంచిలో దుర్వినియోగమైన రూ.67.52 లక్షలను రికవరీ చేశామని, ఈ నెల 17న స్వయం సమాయక సంఘాల ఖాతాలకు జమ చేస్తామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ ముతాబత్తుల నానిబాబు బ్యాంకు స్వయం సహాయక సంఘాల ఖాతాదారులకు చెందిన డిపాజిట్ నగదును దుర్వినియోగం చేసినట్టు ఫిర్యాదు చేశారు. దీనిపై డిఆర్‌డిఎ అధికారులు విచారణ చేపట్టారు. రూ.67.52 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. బిజినెస్ కరస్పాండెంట్ నానిబాబు పని చేస్తున్న విజన్ ఇండియా టెక్ సర్వీసెస్ లిమిటెడ్ నుంచి వసూలు చేసి సంబంధిత బ్యాంకు ఖాతాల్లో ఈనెల 17న జమ చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి బ్యాంకు అధికారులను ఆదేశించారు. దుర్వినియోగమైన నగదుపై జిల్లా గ్రామీణాభివృద్ధి పథకం సంచాలకులు ఎన్‌వివిఎస్.మూర్తి మాట్లాడారు. రూ. 67.52 లక్షలు నగదు 64 స్వయం సహాయక సంఘాల ఖాతాదారులకు చెందినదిగా గుర్తించి రికవరీ చేశామన్నారు. పుణ్యక్షేత్రానికి చెందిన 15 ఖాతాలకు రూ.26.69 లక్షలు, కొండగుంటూరు పాకలుకు చెందిన రెండు ఖాతాలకు రూ.81 వేలు, సంపత్‌నగర్‌కు చెందిన ఆరు గ్రూపుల ఖాతాలకు రూ.5.45లక్షలు, జి.యర్రంపాలెంకు చెందిన 41 ఖాతాలకు రూ.34,11,757 మెత్తం రూ.64,06,757 గుర్తించామన్నారు.

ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం

ప్రజాశక్తి - పెరవలి

మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం ఇంజినీర్స్ డేను నిర్వహించారు. భారతదేశం గర్వించదగ్గ ఇంజినీర్ భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య 163వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెరవలి మండల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కోలా సీతయ్యనాయుడు ఆధ్వర్యంలో ఇంజినీర్లను ఘనంగా సత్కరించారు. ఇంజినీర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పెరవలి మండలం లయన్స్ క్లబ్ అసోసియేటెడ్ సభ్యుడు పాస్ట్ డిస్టిక్ గవర్నర్ మాదిరెడ్డి బాబుజీరావు సౌజన్యంతో ఈ సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జీవితంలో పలు సంఘటనలను వివరించారు. ఇంజినీర్‌గా ఆయన చేసినసేవలను గుర్తు చేశారు. విశ్వేశ్వరయ్య తొలుత మైసూరు సంస్థానంలో 1912 నుండి 1918 వరకు దివాన్‌గా పనిచేశారని తెలిపారు. 1955లో ఆయనకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించిందన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇంజినీర్‌గా ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా బ్రిటిష్ ప్రభుత్వం తరపున ఐదవ కింగ్ జార్జ్ నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించారు. మైసూర్‌లోని కృష్ణరాజసాగర్‌కు ఛీఫ్ ఇంజినీర్‌గా పనిచేశారన్నారు. హైదరాబాద్‌ను మూసీ నది వరదల నుంచి రక్షించడానికి పలు పథకాలు రూపొందించిన వ్యక్తి అని గుర్తు చేశారు. టిటిడి ఘాట్ రోడ్ల నిర్మాణం కూడా ఆయనే చేశారన్నారు. అనంతరం హౌసింగ్ ఎఇ విక్టర్‌బాబు, విద్యుత్ ఎఇ ఎం.డేవిడ్‌నిశ్చల్, అడపా శ్రీనివాస్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సాయి, త్రిమూర్తులు, రాజ్‌కుమార్, సూరిబాబు, మైకేల్, భరత్, శివకుమార్, భాను, జరేష్‌లను దుస్సాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షులు కోలా సీతయ్యనాయుడు, పిడిజి మాదిరెడ్డి బాబుజీరావు, ఎంపిపి కె.సీతారాంప్రసాద్, సెక్రటరీ బూరుగుపల్లి రాజు, ట్రెజరర్ ఏడిద వీరవెంకటసత్యనారాయణమూర్తి డైరెక్టర్లు సలాది ఉదయభాస్కరరావు, ఒంటెద్దు గోవిందరాజులు నాయుడు, సచివాలయ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.


-బండారు సత్తిబాబు, పశు రైతు, పెదపట్నంలంక

రిజర్వ్ ఫారెస్ట్‌లోనే చిరుత సంచారం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

దివాన్ చెరువు రిజర్వ్ అటవీ ప్రాంతంలోనే చిరుత సంచరిస్తుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో అమర్చిన ట్రాప్ కెమెరాలో 15వ తేదీ తెల్లవారు జామున చిరుతపులి కదలికలు రికార్డు అయ్యాయన్నారు. సిసి కెమెరాలు, ట్రాప్ కెమెరాల ద్వారా చిరుత కదలికలను గమనిస్తున్నామని తెలిపారు. చిరుతను పట్టుకునేందుకు ట్రాప్ బోనులను ఏర్పాటు చేశామన్నారు. నివాస ప్రాంతాల్లో ప్రజల నుండి వచ్చిన సమాచారం తీసుకొని వెళ్ళి తనిఖీ చేయగా ఎటువంటి ఆధారాలు లభించలేదు. ప్రస్తుతం నివాస ప్రాంతాల్లో చిరుతపులి సంచరిస్తున్నట్లు నిర్ధారణ లేదని స్పష్టం చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి థర్మల్ డ్రోన్ కెమెరాను ఉపయోగించి శోధన కూడా ప్రారంభించామన్నారు. దివాన్‌చెరువు, ఆటోనగర్ ప్రాంతాల్లో చిన్నారులను బయట తిరగనివ్వరాదన్నారు. అటవీప్రాంతానికి ఆనుకొని ఉన్న ప్రాంతాల్లో పిల్లలను సాయంత్రం 6 గంటల తర్వాత బయటకు తిరగకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సోమవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 11గంటల వరకూ 11కెవి లైన్ పనుల నిమిత్తం మల్లయ్యపేట విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని 11 కెవి ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని విద్యుత్ శాఖ ఇఇ నక్కపలి శామ్యూల్ తెలిపారు. ఆర్ అండ్ బి వాంబే కాలనీ, రాజీవ్‌గాంధీ కాలనీ, మున్సిపల్ కాలనీ, రత్నంపేట, కోరుకొండ రోడ్ రాజా థియేటర్ ఏరియాలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఆర్‌వి నగర్ ఫీడర్ పరిధిలో ఆర్‌వి నగర ఏరియా, వీవర్స్ కాలనీ, విద్యానగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. దీన్ని విద్యుత్ వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

లయన్స్ సేవలు అభినందనీయం

పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి- కడియం

లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆలిండియా లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సమాఖ్య రాజమండ్రి, కడియం హార్టికల్చర్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, ఎంఎల్‌ఎ గోరంట్ల పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన లయన్స్ క్లబ్ కార్యవర్గ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడారు. నిరంతరం పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, అనేక వైద్య శిబిరాలను నిర్వహించి ఉచిత వైద్యం అందిస్తూ పేదల పెన్నిధిగా గుర్తింపు తెచ్చుకున్న పుల్లా ఆంజనేయులు రెండవసారి లయన్స్ క్లబ్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం హర్షణీయమన్నారు. బ్లడ్ బ్యాంకులు, డయాలసిస్ సెంటర్లను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పుల్లా వీరవెంకటరావు, పుల్లా పెద సత్యనారాయణ, పుల్లా వీర్రాజు, పుల్లా చిన సత్యనారాయణ, పుల్లా రామకృష్ణ, పుల్లా వీరబాబు, పుల్లా రాజశేఖర్, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ పాఠంశెట్టి రాంజీ, నర్సరీ సోసియేషన్ ప్రెసిడెంట్ మల్లు పోలరాజు, తాడాల చక్రవర్తి, నక్కా అమ్మిరాజు, బొర్సు సుబ్బారాయుడు పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గం

వరద బాధితులకు విరాళాలు


తాళ్లపూడి : విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు కూటమి నాయకులు మండలంలో విరాళాలు సేకరించారు. ఈ మొత్తం రూ.4.30 లక్షలను యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య ద్వారా కొవ్వూరు ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావుకు ఆదివారం అందించారు. సిఎం ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని గజ్జరం, బల్లిపాడు నుంచి రూ.లక్ష చొప్పున, పోచవరం, అన్నదేవరపేట గ్రామాల నుంచి రూ.90 వేల చొప్పున, తాడిపూడి గ్రామం నుంచి రూ.50,116 విరాళాలు సేకరించారు. మలకపల్లి సర్పంచ్ రాపాక రాజేశ్వరి, మాజీ సర్పంచ్ మద్దిపాటి ప్రకాశం, టిడిపి నాయకులు సిహెచ్.వెంకట్రావు ఆధ్వర్యంలో సుమారు రూ.2.30 లక్షల విరాళాలు సేకరించి ముప్పిడికి అందించారు. తాడిపూడి గ్రామం నుంచి టిడిపి, కూటమి నాయకులు నామ కొండబాబు ఆధ్వర్యంలో సుమారు లక్ష రూపాయలు విరాళాలు సేకరించారు.

రాజమహేంద్రవరానికి కాటవరం ఇసుక

ప్రజాశక్తి - సీతానగరం

రాజమహేంద్రవరంలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులకు కాటవరం ఇసుకను కేటాయిస్తూ జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. నిర్మాణాల నిమిత్తం ఇసుక కోసం రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ దరఖాస్తు చేశారు. ఈమేరకు రాజమహేంద్రవరంలో మున్సిపాలిటీ చేస్తున్న పనులకు అధిక పరిమాణంలో ఉన్న ప్రతి పనికి రోజుకు 80 మెట్రిక్ టన్నులు, మిగిలిన 31 పనుల కోసం రోజుకు 40 మెట్రిక్ టన్నులు ఇసుక కేటాయిస్తూ సుబ్రహ్మణ్యం ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక మైనింగ్ పాలసీ 2024 రూపొందించే వరకు ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం లేకుండా వినియోగదారులకు ఇసుక సరఫరా చేయడానికి మధ్యంతర యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత కొత్త ఇసుక మైనింగ్ పాలసీ 2019, ఇసుక పాలసీ 2021 తక్షణం అమలులోకి వచ్చేలా సవరణలు చేశారు. కాటవరం గ్రామంలో సెప్టెంబర్ 5 నాటికి 2,879 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, టన్ను రూ.420 విక్రయించాలని ఆదేశాలు వచ్చాయి. సీజ్ చేసిన ఇసుకను వివిధ పనుల నిర్వహణకు మదింపు ధర చెల్లించి రాజమహేంద్రవరం కార్పొరేషన్‌కు కేటాయించారు. టన్నుకు రూ.270 చొప్పున ముందస్తు చెల్లింపుగా చెల్లించారు. మిగిలిన మొత్తాన్ని 4 నెలల్లో బిల్లులు స్వీకరించిన తర్వాత కాంట్రాక్టర్ ద్వారా చెల్లిస్తారని కమిషనర్ హామీ ఇచ్చారు. శనివారం రాత్రి నుంచి ఇసుకను తరలిస్తున్నారు.

కార్టూ'నిజం'



వేతన బకాయిల కోసం మంత్రి దుర్గేష్‌కు వినతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఏడు నెలల వేతన బకాయిలను ఇప్పించాలంటూ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కు మండలానికి చెందిన గ్రామ సహాయకులు ఆదివారం వినతిపత్రం అందించారు. మహా యాగ ఆహ్వాన పత్రిక విడుదల నిమిత్తం పాలంగి విచ్చేసిన మంత్రి దుర్గేష్‌కు ఈ వినతి పత్రం అందించారు. ఉన్నతాధికారులు తమ గోడు పట్టించుకోకపోవంతో వరద సహాయక చర్యల్లో తలమునకలై ఉన్న మంత్రికి తప్పని పరిస్థితిలో వినతిపత్రం అందించాల్సి వచ్చిందని గ్రామ సహాయకుల మండల అధ్యక్షురాలు గద్దె రాజేశ్వరి అన్నారు. మండలంలో మొత్తం 39 మంది గ్రామ సహాయకులు విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. వినతిపత్రం అందుకున్న మంత్రి దుర్గేష్ తక్షణమే స్పందించారు. పీడికి ి ఫోన్ చేసి, సమస్య పరిష్కారం దిశగా ఆలోచించాలని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వారికి జీతం వచ్చేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగం హేమలత, మడిచర్ల జయసుధ, గారపాటి శ్రీదేవి, అరిగెల వెంకటలక్ష్మి, బిరుదుకోట భవాని, చల్లా కరుణ, విఒఎలు పాల్గొన్నారు.


మంత్రికి వినతిపత్రం అందిస్తున్న గ్రామ సహాయకులు

వేతనాలు అందక ఇబ్బందులు

ప్రజాశక్తి - సీతానగరం

పస్తులుంటున్నా పట్టించుకునే వారే లేరని పదిహేను నెలలుగా జీతాలు లేక అవస్థలు పడుతున్నామని సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం పురుషోత్తట్నంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కార్మిక నాయకుడు కట్టా వీరబాబు మాట్లాడారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు సత్యసాయి బాబా తాగునీటి పథకాన్ని నెలకొల్పారని తెలిపారు. ఈ పథకంలో పనిచేస్తున్న సిబ్బందికి నెలలు తరబడి జీతాలు చెల్లించట్లేదన్నారు. దీంతో సిబ్బంది రోడ్డున పడ్డారన్నారు. పదిహేను నెలలుగా జీతాలు లేక ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిఆపరు. పలుమార్లు సంబంధిత అధికారులకు విన్నవించినా ఫలితం లేదన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడుతుంటే కాంట్రాక్టర్లను సంప్రదించాలని చేతులు దులిపేసుకుంటన్నారన్నారు. కాంట్రాక్టర్‌ని అడుగుతుంటే ప్రభుత్వం బిల్లులు ఇస్తే తాము వేతనాలు ఇవ్వగలమని, లేకుంటే లేదని సమాధానం ఇస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వేతనాలు అందేలా చూడాలన్నారు. లేకుంటే మంగళవారం నుంచి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే నిరవధిక సమ్మెకు దిగడానికి కూడా సిద్ధమని శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కట్టుమూరు వీరబాబు తెలిపారు.

డ్రెయినేజీ పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - చాగల్లు

మీనాపురంలో డ్రెయినేజీ పనులకు ఆదివారం ఎంపిపి మట్టా వీరాస్వామి భూమి పూజల చేశారు. మండల పరిషత్ నిధులు రూ.14.50 లక్షలతో ఈ డ్రెయినేజీ పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు, మాజీ ఎంపిపి కేతా సాహెబ్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు నాదాల శ్రీరామ్‌చౌదరి(నాని), కొవ్వూరు నియోజకవర్గం నాయకులు కరుటూరు సతీష్, ఉప సర్పంచ్ మేకరాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

3వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి- తాళ్లపూడి

తాళ్లపూడి బస్టాండ్ సెంటర్లో ఆలయాల కూటమి వద్ద గణపతి యువజన సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం మూడు వేల మందికి అన్నదాన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివ, డివి మాట్లాడారు. ప్రజల సహకారంతో 24 ఏళ్లుగా అన్నదానం చేస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 14 సంవత్సరాల నుంచి ఈ ఉత్సవాలకు మట్టి ప్రతిమనే వాడుతున్నామని తెలిపారు. గోదావరి తగ్గుముఖం పట్టడంతో పాటు ఆదివారం సెలవు దినం కావడంతో మండలంలోని అనేక ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలు గోదావరి నదిలో నిమజ్జనానికి తీసుకొచ్చారు.

115 మందికి వైద్య పరీక్షలు

నల్లజర్ల : నల్లజర్ల మండలం గంటావారిగూడెం గ్రామంలో టిడిపి మండల అధ్యక్షులు తాతిని సత్యనారాయణ ఇంటి వద్ద ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విజయవాడ నుంచి వచ్చిన డాక్టర్ వైవి.రావు పలువురికి ఉచితంగా గుండె వైద్య పరీక్షలు నిర్వహించారు. 115 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో యలమర్తి రత్నకిషోర్, గారపాటి ప్రసాద్, టిడిపి గోపాలపురం నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు



స్వాధీనం చేసుకున్న వ్యాన్‌తో అధికారులు

పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - గండేపల్లి

పిడిఎస్ బియ్యం తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు జెడ్.రాగంపేటలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ వాహన తనిఖీల్లో ఒక వాహనాన్ని తనిఖీ చేయగా 93 బస్తాలలో సుమారు 38.84 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. కిర్లంపూడి మండలానికి చెందిన చెందిన నల్లంశెట్టి లక్ష్మీనారాయణకు చెందిన పిడిఎస్ బియ్యంను దివాన్‌చెరువు ప్రాంతంలోని పౌల్ట్రీ ఫారాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. వీటి విలువ రూ.1,74,789 ఉంటుందని తెలిపారు. అక్రమ రవాణా చేస్తున్న సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు పోలీసులకు సిఫార్స్ చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు.



ఆధారాలను సేకరిస్తున్న క్లూస్‌టీమ్ సభ్యులు

తాళాలు వేసి ఉన్న ఇంట్లో చోరీ

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో తాళాలు వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిందని తాళ్లపూడి పోలీస్‌స్టేషన్లో ఆదివారం కేసు నమోదైంది. ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. అన్నదేవరపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కప్పగంతుల శ్రీరామచంద్రమూర్తి ఈనెల 1న ఇంటికి తాళం వేసుకుని విజయవాడలోని తన కుమార్తె వద్దకు వెళ్లారు. తిరిగి ఆదివారం అన్నదేవరపేట తన ఇంటికి వచ్చారు. తాళం పగులగొట్టి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులను ఆశ్రయించారు. ఎస్ఐ రామకృష్ణ సంఘటనా ప్రదేశాన్ని సందర్శించారు. నగదు, బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. వాటి విలువ తెలియాల్సి ఉంది. ఘటనా ప్రాంతాన్ని క్లూస్ టీమ్ సందర్శించి ఆధారాలను సేకరించింది. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

నార్కేడిమిల్లిలో చోరీ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని నార్కేడిమిల్లిలో ఒక ఇంటిలో గుర్తు తెలియని వ్యక్తులు బంగారం, వెండి చోరీ చేసిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నార్కేడిమిల్లి గ్రామానికి చెందిన పోతురెడ్డి సత్యనారాయణ వచ్చల వ్యాపారం చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో సుమారు 15 రోజుల క్రితం వ్యాపారం చేసుకునేందుకు కుటుంబంతో సహ కడప వెళ్లారు. ఈనెల 14న నార్కేడిమిల్లిలో తన ఇంటి ఎదురుగా ఉంటున్న తన పిన్ని లక్ష్మీనరసమ్మ సత్యనారాయణ ఇంటి తలుపులు తీసి ఉండడం గమనించి ఆమె వెళ్లి చూసేసరికి తాళం పగలగొట్టి ఉంది. దీంతో ఈ విషయం సత్యనారాయణకు చెప్పింది. వారు కడప నుంచి బయలుదేరి ఇంటికి వచ్చి చూసుకునేసరికి బీరువా తలుపులు తెరిచి ఉండడంతో బీరువాలో ఉన్న 20 గ్రాముల బంగారం, 15 తులాల వెండి లేకపోవడాన్ని గుర్తించారు. ఈ మేరకు ఆదివారం స్థానిక స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు

అదృశ్యమైన వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు పాటిరేవులో ఆదివారం గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 14వ తేదీ ఉదయం అప్పనపల్లి సాకావారిపేటకు చెందిన వడ్డి నాగరాజు(36) కాలకృత్యాలు నిమిత్తం దగ్గరలోని పాటిరేవు వైపు వెళ్లి కనిపించలేదు. దీంతో అతని అన్నయ్య వడ్డి అభిమన్యుడు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేశారు. కాలకృత్యాలు నిమిత్తం పాటి రేవు వైపు వెళ్లిన నాగరాజు మృతదేహాన్ని ఆదివారం పాటి రేవులో గుర్తించామని నగరం పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజోలు ఏరియా ఆసుపత్రికి పంపించామన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని పడమర చోడవరం గ్రామానికి చెందిన తానింకి నాగేంద్ర వరి కోత మిషన్‌తో పని చేస్తుండగా మిషన్ విద్యుత్ వైర్లకు తగిలింది. దీంతో అతడు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. నల్లజర్ల సిఐ నక్క శ్రీనివాస్ ఘటనా ప్రాంతాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని సుభద్రపాలెంలో ఆరేళ్ల చిన్నారిపై 54 ఏళ్ల ఉన్నమట్ల వెంకటనాగేశ్వరరావు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోక్సో కేసు నమోదు చేశామని నల్లజర్ల సిఐ నక్క శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం బాలిక ఎదురు ఇంట్లో ఉన్న ఉన్నమట్ల వెంకటనాగేశ్వరరావు ఇంటికి రోజులాగే ఆడుకునేందుకు వెళ్లింది. ఈ సమయంలో బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక ఏడుస్తూ ఇంటికి వెళ్లింది. బాలికను తల్లి ఆరా తీయగా అసలు విషయం తెలిపింది. తల్లి నల్లజర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. కొవ్వూరు డిఎస్‌పి దేవకుమార్ ఆధ్వర్యంలో విచారణ చేశారు. ఆదివారం నిందితునిపై పోక్సో కేసు నమోదు చేశామని సిఐ తెలిపారు.

వర్తక సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం



సంత మార్కెట్ నూతన కమిటీ సభ్యులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సంత మార్కెట్ విజయ దుర్గ కూరగాయల వర్తక సంఘం నూతన కమిటీ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. ఆదివారం సంత మార్కెట్ కార్యాలయంలో జరిగిన వ్యాపారుల సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. సంఘ అధ్యక్షులుగా కడియం శ్రీను, ఉపాధ్యక్షులుగా గుండేపల్లి సుధాకర్, కోశాధికారిగా నారెం వెంకటరమణ ఎంపిక య్యారు. అలాగే కమిటీ సభ్యులుగా వాసంశెట్టి శ్రీను, కొండేపూడి సత్తిబాబు, అల్లం వీరబాబు, టెక్కలి సత్తిబాబు, బిఎస్ఎన్. మణికంఠ, మేడిశెట్టి సత్తిబాబు, అనపర్తి బాబి, తాతాజీ ఎంపికయ్యారు. నూతన కమిటీ సభ్యులను పూలమాలలతో పలువురు అభినందించారు.

బాలల కార్యక్రమాలను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నరసింహశాస్త్రి

ప్రజాశక్తి - సామర్లకోట

అక్టోబర్ నెలలో తమ సంస్థ ఆధ్వర్యంలో జరిగే బాలల కార్యక్రమాలను విజయవంతం చేయాలని అంగర లక్ష్మీ కాంతం ఎడ్యుకేషనల్ ఆస్వాదన సాహితీ అధ్యక్షులు గొట్టుముక్కల వెంకట లక్ష్మీ నరసింహ శాస్త్రి కోరారు. ఆదివారం మండలంలోని మాధవపట్నం గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన బాలలసభలో ఆయన మాట్లాడారు. తమ సంస్థ అక్టోబర్ నెలలో నిర్వహించే బాలల కార్యక్రమంలో వివిధ పోటీలు నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు.

శిథిలావస్థలో కపిలేశ్వరపురం లాకులు

వృధాగా పోతున్న సాగునీరు



మరమ్మతులకు గురై కదలలేని లాకుల తలుపులు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం లో 1942వ సంవత్సరం బ్రిటిష్ హయాంలో నిర్మించిన లాకులు శిథిలావస్థకు చేరుకున్నాయి, 36388 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన లాకుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో వాటి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. సాగు నీటి ప్రవాహాన్ని కట్టడి చేసి మెరక ప్రాంతాలకు నీరందించేందుకు నిర్మించిన ఇరిగేషన్ తలుపులకు రంధ్రాలు పడి లీకేజీల తో పెద్ద ఎత్తున నీరు వధాగా పోతోంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగునీరు కొరతతో మెరక ప్రాంతాల్లో వరిచేలకు నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు వీటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం ఇక్కడ ఎగువ లాకులు, దిగువ లాకుల తలుపులు మూతబడి తెరుచుకునే కంట్రోలింగ్ సిస్టం సక్రమంగా పనిచేయడం లేదు. ఈ లాకులకు మరమ్మతులు చేసి తలుపులకు నూతన నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించి గతంలో టెండర్లు పిలిచారు. అయితే ఆ టెండర్ ప్రక్రియ జరగక పోవడం వల్ల నిర్ణయం మాత్రం అమలుకు నోచుకోలేదు. దీంతో సాగునీరు యధావిధిగా వృధా అవుతూనే ఉంది. ఇక్కడ పనిచేసేందుకు సిబ్బంది పూర్తిస్థాయిలో లేరు. ప్రస్తుతం లాక్ సూపరింటెండెంట్‌తో పాటు తో పాటు ఒక లస్కర్ లు మాత్రమే ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది నిర్వహించేందుకు నిర్మించిన క్వార్టర్లు శిథిలావస్థకు చేరడంతో అవి నివాసానికి పనికి రాకుండా పోయాయి. దీంతో సిబ్బంది బయట ప్రాంతాల్లో అద్దెకు ఉంటూ ఇక్కడకు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు .ఈ ప్రాంతం అంతా విష సర్పాల నిలయంగా మారడంతో సిబ్బంది భయం గుప్పెట్లో విధులు నిర్వహిస్తున్నారు .సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తక్షణం స్పందించి లాకు లకు మరమ్మతు పనులతో పాటు సిబ్బందిని నియమించాలని రైతులు, సిబ్బంది,మండలప్రజలు కోరుతున్నారు.



లాకుల తలుపుల రంధ్రాల నుండి వృధాగా పోతున్న సాగునీరు



లాకుల సిబ్బంది విధులు నిర్వహించే శిథిలావస్థకు చేరిన భవనం

శెట్టిబలిజ ఆత్మీయ సమ్మేళనం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం ఎన్‌డిఎ కూటమి శెట్టి బలిజ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అమలాపురం నియోజకవర్గం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరు ప్రజా ప్రతినిధులను సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. చాలా కాలంగా మొగళ్లమూరు నుంచి తూర్పులంక మీదగా అల్లవరం మెయిన్ రోడ్డు వరకు వేయవలసిన బిటి రోడ్డు నిర్మాణం ఆకస్మికంగా ఆగిపోయింది. దీంతో ప్రజలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి ఆ రోడ్డును పున:ప్రారంభించవలసిందిగా మంత్రి సుభాష్‌ని, స్థానిక ఎంఎల్ఎ ఆనందరావుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు దెందుకూరు సత్తిబాబు రాజు, పెచెట్టి చంద్రమౌళి, పేచెట్టి విజయలక్ష్మి అల్లవరం మండల నాయకులు కట్టా నారాయణమూర్తి, కట్టా జనార్ధన్, గుడాల పుల్లయ్య శెట్టి, కడలి సత్యనారాయణ, కడలి వెంకటేశ్వరరావు శెట్టిబలిజ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు నగదు ప్రోత్సాహకాలు



ప్రోత్సాహకాలు అందిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి -మామిడికుదురు

హుస్సేన్ ఎడ్యుకేషనల్ ఆసోసియేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్ గౌస్ మోహిద్దీన్ కొనియాడారు మామిడి కుదురులో ఆదివారం నిర్వహించిన సమావేశం లో అసోసియేషన్ ఆధ్వర్యంలో 20 మంది విద్యార్థులకు మెమెంటోలు నగదు ప్రోత్సాహకాలు అందించారు. 70 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పరీక్ష అట్టలు అందించారు. సర్పంచ్ మాట్లాడుతూ రిటైర్డ్ డి ఇఒఓ స్వర్గీయ సర్కిల్ గులామ్ మోహది 1972లో అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రతిభావంతులైన పేద ముస్లిం విద్యార్థులకు అండగా నిలిచారన్నారు ఈ కార్యక్రమాల్లో సజ్జాద్ హుస్సేన్,ఎండి అలీ బేగ్, నన్నేసా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



పాతకోట గ్రామ రైతులకు దాణా పంపిణీ

ముంపు ప్రాంతాల్లో పశువుల దాణా పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో ప్రసన్న విఘ్నేశ్వర లైటింగ్, సౌండ్ యూనియన్ కపిలేశ్వరపురం మండలం.లక్ష్మీ గణపతి టెంట్ హౌస్ లైటింగ్ సౌండ్స్ గంగవరం మండలం వారి ఆర్థిక సాయంతో పాతకోట గ్రామంలో రైతులకు ఎండుగడ్డి, గొర్రెల దాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వాసంశెట్టి సత్యం , స్థానిక కూటమి నాయకులు, రైతులు,, కార్యకర్తలు పాల్గొన్నారు.

నర్సిపూడి బిసి యువత జనసేనలో చేరిక

ప్రజాశక్తి-ఆలమూరు

నర్సిపూడిలో స్థానిక జనసేన నేత వుండమట్ల బాలకృష్ణ సారధ్యంలో గ్రామానికి చెందిన బిసి యువత నాయకులు గుత్తుల సురేష్, నరాల నాగేంద్ర, అనుచరులు 25 మందితో వైసిపిని వీడి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసు సమక్షంలో ఆదివారం జనసేనలో చేరారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ ప్రతి ఒక్కరికి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే బిసి యువత శ్రీనివాస్ ను సత్కరించారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ ఎపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎక్కడ సమస్యలు ఉన్న తనదైన శైలితో సమస్యను పరిష్కరిస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, జిల్లా కార్యదర్శి బొక్కా ఆదినారాయణ, మద్దూరి పవన్ కుమార్, ఉండమట్ల దుర్గయ్య , చామకూరి శ్రీనివాసు, వుండమట్ల దుర్గా ప్రసాద్, ఆనాల బాలు, చిట్టూరి రవి, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ కార్యాలయంలో ఘనంగా ఇంజినీర్స్ డే

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం స్థానిక డివిజన్ కార్యాలయం లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రవికుమార్ అధ్యక్షతన ఆదివారం ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, జూనియర్ ఇంజినీర్లు కలిసి ఎం.రవికుమార్‌కు పూల మాలలు అందజేసి శాలువాలతో సత్కరించారు.

వెంకన్న ఆలయ ముఖద్వారం ప్రారంభం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని టేకి లో శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఆదివారం స్వామి వారి ముఖద్వారం ప్రారంభించారు. దాతల సహకారంతో నిర్మించిన ముఖద్వారానికి వేద పండితులు పూజలు నిర్వహించిన అనంతరం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆలయం వద్ద భారీ అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులతో పాటు అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

జిల్లా కబడ్డీ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - సామర్లకోట

కాకినాడ జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నిక ఆదివారం సామర్లకోట నవభారత్ వెంచర్స్ మూతపడ్డ చక్కెర ఫ్యాక్టరీ క్వార్టర్స్‌లో నిర్వహించారు. జిల్లా కమిటీ అధ్యక్షులుగా డివివిఎస్.శ్రీనివాసరావు(కిర్లంపూడి), ఉపాధ్యక్షులుగా బడుగు శ్రీకాంత్ (సామర్లకోట), జిల్లా కార్యదర్శిగా కొండపల్లి శ్రీను(వేట్లపాలెం), జిల్లా కోశాధికారిగా నిమ్మకాయల కిరణ్‌కుమార్ (సామర్లకోట), జిల్లా సహాయ కార్యదర్శిగా వివిడి ప్రసాద్ (వేట్లపాలెం), స్టేట్ రిఫరీ బోర్డ్ ఛైర్మన్‌గా భోగిళ్ళ మురళీకుమార్ (సామర్లకోట)లను ఏకగ్రీవంగా నియమించినట్లు నిర్వాహకులు ప్రకటించారు. కమిటీ ఎన్నికల ప్రక్రియను ఎపి కబడి అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వెంకటరెడ్డి, యలమంచిలి శ్రీకాంత్, రిటైర్డ్ జడ్జి కె.రామారావు, రాష్ట్ర కోశాధికారి ఎం.సుబ్బరాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.అర్జునరావు, అడిషనల్ ఎస్‌పి బి.సత్యనారాయణ, మాజీ కార్యదర్శి సిహెచ్.మణికంఠ, బి.మురళి టెక్నికల్ అడ్వైజర్ బి.మురళీ నిర్వహిచారు. నూతన కమిటీకి ఎంపికైన వారిని పలువురు అభినందించారు.

కోడిపందేలు ఆడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - సీతానగరం

కొండేశ్వరం గ్రామ శివారు పామాయిల్ తోటలో కోడిపందేలు ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు... కొండేశ్వరం శివారు పామాయిల్ తోటలో కోడి పందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం పోలీసులకు అందింది. దీంతో ఎస్ఐ రామ్‌కుమార్ సిబ్బందితో కలిసి శిబిరంపై దాడి చేశారు. ఈ దాడుల్లో కోల మూరు, కొంతమూరు, తొర్రేడు గ్రామాలకు చెందిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3,850 నగదు, 3 పందెం కోళ్లు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - సీతానగరం

కడుపునొప్పి తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సీతానగరం మండలం మిర్తిపాడులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మిర్తిపాడు గ్రామానికి చెందిన దారా రాముడు(27) మూడు నెలల నుంచి తీవ్రమైన కడపునొప్పితో బాధపడుతున్నాడు. కాలేయ సమస్య కూడా ఉంది. శనివారం ఉదయం కడుపునొప్పి భరించలేక కలుపుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో శనివారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించామన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కొండయ్యపేట లూథరన్ హైస్కూల్ వెనుక వీధిలో ఆదివారం సాయంత్రం వేముల సురేఖ(35) అనే వివాహిత ఉరి వేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా ప్రాంతాన్ని ఎస్ఐ మౌనిక పరిశీలించారు. వేముల సురేష్ తన భార్య సురేఖ, మూడు సంవత్సరాల కుమార్తెతో కొండయ్యపేటలో అద్దె ఇంటిలో నివసిస్తున్నారని, ఆదివారం భార్యాభర్తల మధ్య కలతలు రేగిన నేపథ్యంలో ఈ సంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. ఆమెను స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారన్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF THE 4th ADDL. DISTRICT & SESSIONS JUDGE, KAKINADA
A.S.No.36 / 2022

Between:
Kurakula Ashok ...Appellant
and
Zaveri Aravind Kumar & 3 others ...Respondents

R3: Kurakula Nageswara Rao
S/o. Venkateswara Rao, Business
D.No.2-184/3, Ganganapalli Village
Kakinada Rural Mandal

R4: Kurakula Malleswari
W/o. Nageswara Rao, House Wife
D.No.2-184/3, Ganganapalli Village
Kakinada Rural Mandal

పై నెంబరు అప్పీలు దావా నందు రెస్పాండెంట్స్ 3 మరియు 4 వార్లు అయిన మీకు పై శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు రిజిష్టర్డ్ పోస్ట్ ద్వారా దావా సమన్లు పంపినను మీరు తీసుకొనకుండ కాలయాపన చేయుచు తప్పించుకొని తిరుగుతున్నారు. సదరు కారణము వలన సమన్లు అమలు జరగలేనందున మీరు హాజరై నిమిత్తము ది.**04-10-2024** తేదీన శ్రీ కోర్టువారి ముందు ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్పు తీర్మానించబడునని యిందుమూలంగా తెలియపర్చడమైనది. **(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)**

VEMURI R.L.NIKHILA
Advocate
D.No.67-7-4/7, Ashok Nagar
Kakinada, Cell: 9381432661



అవార్డు అందుకుంటున్న వీరశివ

ఆనూరు యువకునికి విశిష్ట సేవా పురస్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని ఆనూరు గ్రామానికి చెందిన కర్రి వీరశివ చేస్తున్న సేవలకు గుర్తింపుగా విశిష్ట సేవా పురస్కారం లభించింది. చేయూత సంస్థ 7 వ వార్షికోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు.



ఆదర్శ రైతు అవార్డును అందుకుంటున్న శ్రీనివాస్

మట్టపర్తికి ఆదర్శ రైతు పురస్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణానికి చెందిన మట్టపర్తి శ్రీనివాస్‌కు ఆదర్శ సేవా పురస్కారం లభించింది. చేయూత సంస్థ 7వ వార్షికోత్సవం సందర్భంగా కాకినాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకున్నారు.

రోగులకు రొట్టెలు, పండ్ల పంపిణీ

ప్రజాశక్తి - తాళ్లరేవు

లయన్స్ క్లబ్ అధ్యక్షులు పొన్నాడ పేరయ్యరాజు పుట్టినరోజు సందర్భంగా స్థానిక సిహెచ్‌సిలోని రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీనివాసరెడ్డి, నున్న విశ్వనాథదత్తాత్రేయమూర్తి, సామా సూర్యభగవాన్ గుప్త పాల్గొన్నారు.



ఎంఎల్ఎ చినరాజప్పను సత్కరిస్తున్న ఆలయ అర్చకులు

ఎంఎల్ఎ చినరాజప్పకు సత్కారం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట గణపతి నగరం వినాయకుని ఆలయంలో ఆదివారం రాత్రి ఆలయ అర్చకుల కమిటీ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పను ఘనంగా సత్కరించారు. వినాయక చవితి ముగింపు సందర్భంగా జరిగిన పలు అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త బిక్కిన సాయి, కాకినాడ జిల్లా రైసు మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు నున్న రామకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, శ్రీ భీమేశ్వర ట్రస్ట్ మాజీ ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్, కౌన్సిలర్ బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు. వల్లూరి దొరబాబు,మల్లిపూడి గంగాధర్, అరుణ్ వంశీ,మెండెం సత్రయ్య, పడాల వీరబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

ది. జాంపేట కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి॥ రాజమహేంద్రవరం సెక్రటరీ గారి సంజాయిషీపై యావన్మందికి తెలియచేయునది ఏమనగా రాజమండ్రి ఇన్నీసుపేట కాపురస్తులు శ్రీ కీ.శే.మన్నిపూడి ఆదినారాయణ గారి కుమారుడు శ్రీ మన్నిపూడి రవికుమార్ ఈ క్రింది షెడ్యూలు ఆస్థిపై బ్యాంకులోను నిమిత్తం దరభాస్తు చేసుకొని యున్నారు. సదరు ఆస్థి వారి తండ్రిగారైన మన్నిపూడి ఆదినారాయణ గాడిల్లి అప్పలస్వామి గారి కుమారుడు శ్రీరాములు అతని కుమారుడు సూర్యనారాయణ వద్ద ది.24-06-1981న Doc.No.**3659/1981** దస్తావేజు రీత్య క్రియం పొందినారని సదరు మన్నిపూడి ఆదినారాయణ గారు ఆయన జీవితకాలంలో ది.09.01.2000 న అన్ రిజిష్టర్ వీలునామా ద్వారా వారి భార్య గారైన శ్రీమతి మన్నిపూడి సుబ్బలక్ష్మి గారికి దఖలు పర్చినారని సదరు మన్నిపూడి సుబ్బలక్ష్మి W/o.లేటు ఆదినారాయణ గారు ది.31-05-2024,Doc.No.**17518/2024** రిజిష్టర్డ్ సెటిల్‌మెంట్ దస్తావేజు రీత్యా ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని మన్నిపూడి రవికుమార్,S/oలేటు ఆదినారాయణ గారికి దాఖలు పర్చినారని, సదరు సెటిల్‌మెంట్ దస్తావేజు రీత్యా మన్నిపూడి రవికుమార్ గారికి ఈ క్రింది షెడ్యూలు ఆస్థి పూర్తి హక్కులు వున్నాయి. సదరు షెడ్యూలు ఆస్థిపై లోను నిమిత్తం పై బ్యాంక్‌లో దరఖాస్తు చేసుకొనియున్నారు. కావున సదరు ఆస్థిపై గాని లేటు ఆదినారాయణగారు సుబ్బలక్ష్మి గారి పేర వ్రాయించిన వీలునామా పై గాని ఏమైన ఇతరులకు అభ్యంతరములు వున్నచో ఈప్రకటన వెలువడిన (7) ఏడురోజులలో వ్రాతపూర్వకంగాను, అట్టి అభ్యంతరములు సదరు బ్యాంకు వారికి తెలియ చేయవలసినదిగా కోరడమైనది. లేని యెడల సదరు ఆస్థిపై గాని సదరు వీలునామా పై గాని ఏవిధమైన అభ్యంతరములు లేవని భావించి సదరు దరఖాస్తు దారుడు అయిన మన్నిపూడి రవికుమార్,S/oలేటు ఆదినారాయణ గారి వద్ద నుండి లోను దరఖాస్తు స్వీకరించబడి లోను మంజూరు చేయబడునని ఇందుమూలముగా యావన్మందికి తెలియపర్చడమైనది.

SCHEDULE

Description of the property as per Registred settlement deed dated 31.05.2024 vide Doc.No.17518/2024 in favour of the loan applicat by name MANNIPUDI RAVI KUMAR, S/o. Late Adinarayana.

East Godavari District, Rajahmundry District registry, Rajahmundry Municipal Corporation, 21st ward, Innespeta, near V.T.H.School, Gadilla vari lanc, in that T.S.No.2094/Part, house bearing Door No.38-13-2/2 a G+2 Iron sheet roof building comprising in THREE items total extent of 44.42 square yards within the following boundaries.

Item No.1-Building an extent of 37.76 square yards as per the registered sale deed dated 24-06-1981 vide Doc.No.3659/1981, in that on southern side some extent was left for drainage and as per present measurements 33.99 square yuards within the following boundaries.

EAST : Building belongs to Asisetti Santhoshamma - 27.0 ft
SOUTH : Rajaveedhi - 11.4 ft
WEST : In this 3rd Item land site - 27.0 ft
NORTH : In this 2nd Item - 11.4 ft

Bounded by an exient of 33.99 square yards

Item No.2-As per the settlement deed dated 08.09.2022 vide Doc.No.11019/2022, in that Item No.2in an extednt of 3.77 squere yards in that undivided, unspecified half share an extent of 1.88 square yards and undivided half share as per this property 1.88 square yards total 3.77 suqare yards withinthe following boundaries.

EAST : Building belongs to Asisetti Santhoshamma - 3.0 ft
SOUTH : Rajaveedhi - 11.4 ft
WEST : In this 3rd Item land site - 3.0 ft
NORTH : In this 2nd Item - 11.4 ft

Bounded by an extent of 3.77 square yards

Item No.3 As per the settlement deed dated 08.09.2022 vide Doc.No.11019/2022, in that Item No.1 in an extent of 10 square yards in that undivided, unspecified 1/3 share an extent of 3.33 square yards and according to this property undivided, unspecified 1/3d share i.e., 3.33 square yards totaling to 6.66 square yards in that 1/3 share belongs to Gadilla Suryanarayana Murthy in an extent of 3.33 square yards total 10 square yards within the following boundaries:

EAST : In this 1 and 2 items30.0 ft
SOUTH : In this 1ª Item3.0 ft
WEST : Property belongs to Gadilli Suryanarayana30.0 ft
NORTH : Building belongs to Vanapalli Sanyasi3.0 ft

Bounded by an extent of 10 square yards, in that Item Nos 1 and 2 an extent of 37.77 square yards and in Item No.3, 2/3 square yards in an extent of 6.66 square yards total THREE items 44.42 square yards and along with all usual and easumentary rights.

పి.వి.రామచంద్రరావు
అడ్వకేట్,డోర్ నెం.47-2-10,
గాందీపురం-1, రాజమండ్రి
సెల్ : 9397906929

రాజమండ్రి,
15-09-2024